
కళాసిల్క్స్ ప్రదర్శనలో వస్త్రాలను తిలకిస్తున్న మహిళలు

చేనేత వస్త్ర కళా ప్రదర్శనకు విశేష స్పందన

ఎల్‌బీనగర్, అక్టోబరు 12(ఆంధ్రజ్యోతి): ప్రతీఒక్కరు చేనేత వస్త్రాలను ధరించి చేనేత కార్మికులకు చేయూతనందించాల్సిన అవసరం ఎంతైనా ఉందని కళా సిల్క్స్ నిర్వాహకులు వినోద్ నేగి అన్నారు. అలకాపురి కమ్యూనిటీ హాల్‌లో ఏర్పాటు చేసిన కళా సిల్క్స్ హస్తకళా చేనేత ప్రదర్శనకు స్థానికుల నుంచి విశేష స్పందన లభిస్తోందన్నారు. మంగళగిరి, ఉప్పాడ, వెంకట గిరి, భాగల్‌పూర్, కాంతావర్క్స్, హ్యాండ్ బ్లాక్, ప్రింటెడ్ శారీస్, లినెన్ శారీస్, కళంకారి, బెంగాల్ కాటన్, లేడీస్ ఫ్యాన్సీ టాప్స్, డిజైనర్ జాకెట్‌లు, లక్నోచికాన్, బనారస్ శారీస్, ఖాదీ మెటీరియల్, వన్‌గ్రామ్ గోల్డ్ జువెలరీ వంటివి మహిళలను విశేషంగా ఆకట్టుకుంటున్నాయన్నారు. దేశవ్యాప్తంగా 14 నగరాలకు చెందిన చేనేతకారులు తమ ఉత్పత్తులను 70కి పైగా స్టాల్స్‌లో పెట్టి వినియోగదారులకు అందుబాటులో తెచ్చారన్నారు. ప్రదర్శన ప్రవేశం ఉచితమని, మరో వారం రోజుల్లో ప్రదర్శన ముగుస్తోందని నిర్వాహకులు వినోద్ నేగి తెలిపారు.


పతకాలు సాధించిన విద్యార్థులతో వ్యాయామ ఉపాధ్యాయులు

నేషనల్ స్పోర్ట్స్ మీట్‌లో 'బీపీడీఏవీ' సత్తా

చంపాపేట, అక్టోబరు 12(ఆంధ్రజ్యోతి): డీఏవీ నేషనల్ స్పోర్ట్స్ మీట్ లో కంచన్‌బాగ్ మిధానీ టౌన్‌షిప్‌లోని బీపీడీఏవీ పాఠశాల విద్యార్థులు సత్తాచాటినట్లు పాఠశాల ప్రిన్సిపాల్ వీఎస్.ప్రశాంత్ తెలిపారు. డీఏవీ పబ్లిక్ స్కూల్ సఫిల్‌గూడలో ఈ నెల 10, 11వ తేదీల్లో పోటీలు నిర్వహించినట్లు పేర్కొన్నారు. అండర్ -17 బాలికల విభాగంలో 1500 మీటర్ల పరుగు పందెంలో అవిజోష్‌కు బంగారు పతకం, 400 మీటర్ల పరుగుపందెంలో నాగవిహారిక, లాంగ్‌జంప్‌లో షబాన రజత పతకాన్ని సాధించినట్లు ప్రిన్సిపాల్ తెలిపారు. అండర్-14 బాలికల విభాగంలో షార్ట్‌పుట్‌లో నాగవల్లి రజితం, పల్లవిలు.. కాంస్య పతకం, అండర్-14 చెస్, అండర్ 17 నెట్‌బాల్ పోటీలలో బంగారు పతకాన్ని విద్యార్థులు దక్కించుకున్నట్లు తెలిపారు. (సౌత్‌జోన్) తమిళనాడు, తెలంగాణ డీఏవీ పాఠశాలల మధ్య జరిగిన వివిధ పోటీలలో 18 బంగారు, 16 రజిత, 3 కాంస్య పతకాలను విద్యార్థులు సాధించారని ప్రిన్సిపాల్ తెలిపారు. పాఠశాల ఛైర్మన్ కె.మధుబాల, డీఏవీ పాఠశాల ఏఆర్‌ఓ కె.ఆనందవల్లి, ప్రిన్సిపాల్ ప్రశాంత్, ఎల్ఎంసీ సభ్యులు, వ్యాయామ టీచర్లు, ఉపాధ్యాయులు విద్యార్థులను అభినందించారు.


ప్లకార్డులతో కార్పొరేటర్ దరిపల్లి రాజశేఖర్‌రెడ్డి, చిన్నారులు

పర్యావరణ పరిరక్షణ బాధ్యత అందరిదీ

ఎల్‌బీనగర్, అక్టోబరు 12(ఆంధ్రజ్యోతి): పర్యావరణ పరిరక్షణ పరిసరాల పరిశుభ్రత సమాజంలోని ప్రతీఒక్కరి బాధ్యత అని కార్పొరేటర్ దరిపల్లి రాజశేఖర్‌రెడ్డి గుర్తు చేశారు. లింగోజిగూడ డివిజన్ కృష్ణానగర్‌లో పర్యావరణ పరిరక్షణ, పరిసరాల పరిశుభ్రతపై నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా 'రోడ్లపై చెత్త వేయకండి, నీటిని వృథా చేయకండి, వాహనాలను రోడ్ల మధ్యలో నిలపకండి, మన కాలనీని మనం శుభ్రంగా ఉంచుకుందాం' వంటి నినాదాలతో కాలనీ చిన్నారులు ప్లకార్డులు చేతబూని కాలనీ అంతటా ర్యాలీ నిర్వహించారు. ఇలాంటి కార్యక్రమాలు ప్రతీ కాలనీ, ప్రతీ బస్తీలలో నిర్వహిస్తే పరిసరాల పరిశుభ్రత కోసం నిత్యం కష్టపడాల్సిన అవసరం ఉండదని రాజశేఖర్ అన్నారు. కృష్ణానగర్ కాలనీ చూపిన మార్గం ప్రతీ కాలనీకి ఆదర్శం కావాలన్నారు. కార్యక్రమంలో కాలనీ ప్రతినిధులు, చిన్నారులు తదితరులు పాల్గొన్నారు.

ఆలయంలో సీసీ కెమెరాల ఏర్పాటు


సీసీ కెమెరాలను ప్రారంభిస్తున్న ఇన్‌స్పెక్టర్ నాగరాజుగౌడ్ తదితరులు

అబ్దుల్లాపూర్ మెట్, అక్టోబరు 12(ఆంధ్రజ్యోతి): అభయాంజనేయ స్వామి దేవాలయంలో కాలనీ అధ్యక్షుడు మనియాద రమేష్ ఆధ్వర్యంలో సీసీ కెమెరాలను ఏర్పాటు చేశారు. ఆదివారం పెద్దఅంబర్‌పేట్ మున్సిపాలిటీ 4వ వార్డు శాంతినగర్ కాలనీలో ఉన్న ఆలయంలో ఏర్పాటు చేసిన 5 సీసీ కెమెరాలను హయత్‌నగర్ ఇన్‌స్పెక్టర్ నాగరాజుగౌడ్, ఎస్ఐ వెంకట్‌రెడ్డి, మాజీ వార్డు కౌన్సిలర్ వడ్డేపల్లి విద్యావతి విజయేందర్‌రెడ్డి ప్రారంభించారు. కాలనీవాసులు చందాలు వేసుకుని ఆలయంలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవడం అభినందనీయమని నాగరాజుగౌడ్ అన్నారు. అన్ని కాలనీల్లో సీసీ కెమెరాలను ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో కాలనీ వాసులు విక్రమ్, ఆకాష్, అమ్రేష్, నవీన్, బాగప్ప, జగదీస్, బీమప్ప, అనిల్, తులసీ, సురేష్, సుధాకర్, విజయ్, భవానిసింగ్, అంజనేయులు, నర్సయ్య, సిద్ధిరాం తదితరులు పాల్గొన్నారు.

బీఎన్‌రెడ్డినగర్ డివిజన్ అభివృద్ధికి ప్రాధాన్యం

● కార్పొరేటర్ లచ్చిరెడ్డి

వనస్థలిపురం, అక్టోబరు 12(ఆంధ్రజ్యోతి): సమస్యలను త్వరితగతిన పరిష్కరించి డివిజన్‌ను మరింతగా అభివృద్ధి చేస్తానని బీఎన్‌రెడ్డినగర్ కార్పొరేటర్ మొద్దు లచ్చిరెడ్డి అన్నారు. బీఎన్‌రెడ్డినగర్ డివిజన్ సిద్ధి వినాయక హిల్స్ కాలనీలో నూతనంగా నిర్మించిన సీసీ రోడ్డును ఆయన ఆదివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కాలనీవాసులు ఎదుర్కొంటున్న సమస్యలను తన దృష్టికి తీసుకొస్తే ప్రాధాన్యత క్రమంలో భాగంగా పరిష్కరిస్తానన్నారు. కాలనీలను మరింతగా అభివృద్ధి చేసి డివిజన్‌ను తీర్చిదిద్దుతానని పేర్కొన్నారు.

ఈ సమస్యను పరిష్కరించండి



దేశ్‌ముఖ్ గ్రామానికి వెళ్లే రోడ్డు మలుపు ప్రమాదకరంగా మారింది. రోడ్డు మూల వద్ద ఏర్పడిన గుంతలో డ్రైనేజీ నీరు నిలుస్తోంది. వాహనదారులు అదుపుతప్పి ఇందులో పడుతున్నాయి. అలాగే నీరు దుర్వాసన వస్తుందని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అధికారులు సమస్యను వెంటనే పరిష్కరించాలని కోరుతున్నారు.

అబ్దుల్లాపూర్‌మెట్, (ఆంధ్రజ్యోతి):


శ్రీరాంనగర్‌కాలనీలో చిన్నారికి పోలియో నివారణ చుక్కలు వేస్తున్న కార్పొరేటర్ దరిపల్లి రాజశేఖర్‌రెడ్డి


ఆర్‌కేపురం కాలనీలో చిన్నారికి పోలియో చుక్కలు వేస్తున్న యువజన కాంగ్రెస్ రాష్ట్ర నాయకుడు ఉపేందర్‌రెడ్డి


బీఎన్‌రెడ్డినగర్ డివిజన్ టీచర్స్ కాలనీ ఫేస్-2లో చిన్నారికి చుక్కలు వేస్తున్న కార్పొరేటర్ మొద్దు లచ్చిరెడ్డి, కాలనీ అధ్యక్షుడు కొత్త శివముదిరాజ్


సైదాబాద్ అంగన్‌వాడీ కేంద్రంలో పోలియో డ్రాప్స్ వేస్తున్న కార్పొరేటర్ కొత్తకాపు అరుణారెడ్డి

చుక్కల మందుకు చక్కని స్పందన

● పల్స్ పోలియో విజయవంతం

జోన్‌బృందం, అక్టోబరు 12(ఆంధ్రజ్యోతి): చుక్కల మందుకు చక్కని స్పందన వచ్చింది. వైద్యఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో ప్రత్యేక కేంద్రాలు ఏర్పాటు చేసి ఐదేళ్లలోపు చిన్నారులకు పోలియో చుక్కలు వేశారు. ఎల్‌బీనగర్, మలక్‌పేట, మహేశ్వరం, ఇబ్రహీంపట్నం, యాకుత్‌పుర నియోజకవర్గాల పరిధిలోని పలు ప్రాంతాలలో ఏర్పాటు చేసిన పల్స్ పోలియో కార్యక్రమాలలో ప్రజాప్రతినిధులు, వివిధ పార్టీల నాయకులు, వైద్యాధికారులు పాల్గొన్నారు. మన్సూరాబాద్ డివిజన్ సౌత్‌ఎండ్‌పార్కు కాలనీలో గల ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి పాల్గొని చిన్నారులకు పోలియో చుక్కలు వేశారు. పోలియో నివారణకు, ఐదేళ్ల లోపు చిన్నారులందరికీ ఈ చుక్కలు తప్పనిసరిగా వేయించాలన్నారు. కార్యక్రమంలో అడిషనల్ డీఎంహెచ్ఓ డాక్టర్ పాపారావు, ఆరోగ్య కేంద్ర హెల్త్ ఆఫీసర్ డాక్టర్ సోమ అమిత, డాక్టర్ అనీస, మాజీ కార్పొరేటర్ కొప్పుల విఠల్‌రెడ్డి, బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు అనంతుల రాజారెడ్డి, పోచబోయిన జగదీష్‌యాదవ్, యువనేత జక్కిడి రఘువీర్‌రెడ్డి, రుద్ర యాదగిరి, విజయ్‌భాస్కర్‌రెడ్డి, హెల్త్ సూపర్‌వైజర్ భూషణ్, సిబ్బంది పాల్గొన్నారు.


మన్సూరాబాద్ యూపీహెచ్‌సీలో ఏడీఎంహెచ్ఓ డా.పాపారావుతో కలిసి చిన్నారికి పోలియో చుక్కలు వేస్తున్న ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి


కుర్మగూడలో చిన్నారికి చుక్కలు వేస్తున్న బీజేపీ రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు సహదేవ్ యాదవ్


చాదర్‌ఘాట్‌లో డిప్యూటీ డీఎంహెచ్‌వో డాక్టర్ బీర్బస్నీసా సమక్షంలో పోలియో చుక్కలు వేస్తున్న వైద్యాధికారి డాక్టర్ తరుణి


కొత్తపేట యూపీహెచ్‌సీ వైద్యాధికారి డా.సౌమ్య ఆధ్వర్యంలో పోలియో చుక్కలు వేస్తున్న కార్పొరేటర్ పవన్‌కుమార్


నందనవనం బస్తీదవాఖానాలో పోలియో చుక్కలను వేస్తున్న కార్పొరేటర్ సుజాత నాయక్, నాయకులు చంద్రశేఖర్‌రెడ్డి, మమత, జనార్దన్, నర్సింహ తదితరులు


నాగోల్ యూపీహెచ్‌సీలో చిన్నారికి పోలియో చుక్కలు వేస్తున్న డాక్టర్ సరస్వతి, చిత్రంలో ఓబీసీ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షుడు చింతల సురేంద్రనాథ్‌యాదవ్


శాలివాహననగర్ పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో పోలియో చుక్కలు వేస్తున్న వైద్యాధికారి డాక్టర్ తరుణ్


నాగోల్ రాక్‌టౌన్‌కాలనీలోని కిడ్డీ పాఠశాలలో వైద్య సిబ్బందితో కలిసి చిన్నారికి చుక్కలు వేస్తున్న పాఠశాల ప్రిన్సిపాల్ శిరీష


రాగన్నగూడ వార్డు కార్యాలయంలో పోలియో చుక్కలు వేస్తున్న మున్సిపల్ కమిషనర్ అమరేందర్‌రెడ్డి, కార్యక్రమంలో ఏఎన్‌ఎంలు, చిన్నారులు తల్లిదండ్రులు


పసుమాముల అంగన్‌వాడీ సెంటర్‌లో చిన్నారికి చుక్కలు వేస్తున్న బస్తీ దవాఖానా డాక్టర్ శృతి తదితరులు


సుల్తాన్‌వాల్యా బస్తీదవాఖానాలో చుక్కల మందును వేస్తున్న జిల్లా అడిషన్ డీఎంహెచ్ఓ డాక్టర్ పాపారావు, డాక్టర్లు జోతిక, వింధ్య, వైద్య సిబ్బంది శోభారాణి

సామాజిక అంశాలపై అవగాహన అవసరం

● ఎమ్మెల్సీ బొగ్గారపు దయానంద్

దిల్‌సుఖ్‌నగర్, అక్టోబరు 12(ఆంధ్రజ్యోతి): విద్యార్థులు చదువుతో పాటు, సామాజిక పరిజ్ఞానాన్ని పెంపొందించుకున్నప్పుడే ఉన్నత శిఖరాలను సులువుగా అధిరోహించగలరని ఎమ్మెల్సీ బొగ్గారపు దయానంద్ సూచించారు. పాణినీయ మహావిద్యాలయంలో 'మన దేశంతో పొరుగు దేశాల సంబంధాలు' అనే అంశంపై విద్యార్థులు రూపొందించిన ప్రాజెక్టులను ఆయన అభినందించారు. విద్యార్థుల్లో దాగి ఉన్న ప్రతిభను వెలికితీసేందుకు ఇలాంటి ప్రాజెక్టులు ఎంతగానో దోహదం చేస్తాయన్నారు. భారత పొరుగు దేశాలు పాకిస్తాన్, ఆఫ్ఘనిస్తాన్, శ్రీలంక, చైనా, నేపాల్, భూటాన్, మయన్మార్ తదితర దేశాలతో వ్యాపార, వాణిజ్య సంబంధాలపై ప్రాజెక్టును రూపొందించిన ఎస్-బ్యాచ్ 7వ తరగతి విద్యార్థులు మొగిలి భువన్ కార్తీక్, అద్వైత్ గౌడ్, 6వ తరగతి విద్యార్థుల మోర్యాదిత్, భరత్‌సాగర్, ప్రజ్వల్, శ్రీచంద్రలను, 'జీఎస్‌టీ, జీఎస్‌టీ-2.0 సమగ్ర పరిశీలన'పై ప్రాజెక్టు రూపొందించిన 9వ తరగతి విద్యార్థి అశ్వత్‌గౌడ్, 8వ తరగతి విద్యార్థులు కె.లోహిత, వి.శ్రేష్టలను ప్రిన్సిపాల్ ఉషారాణి, డీన్ నాగేశ్వరరావు, ఎస్-బ్యాచ్ ఇన్‌చార్జి సుజాతలు అభినందించారు.


విద్యార్థి భువన్‌కార్తీక్‌ను అభినందిస్తున్న ఎమ్మెల్సీ దయానంద్

పద్మశాలీలు అన్ని రంగాల్లోనూ రాణించాలి

● ఎమ్మెల్సీ ఎల్.రమణ

మన్సూరాబాద్, అక్టోబరు 12(ఆంధ్రజ్యోతి): పద్మశాలీలు ఐకమత్యంతో ముందుకు సాగితే అన్ని రంగాల్లో రాణించవచ్చని ఎమ్మెల్సీ ఎల్.రమణ పేర్కొన్నారు. ఎల్బీనగర్ నియోజకవర్గం ఆటోనగర్ హరిణవనస్థలి ప్రాంగణం అనన్య రిసార్ట్స్‌లో ఆదివారం ఎల్బీనగర్ సర్కిల్ పద్మశాలీ సంఘం ఆధ్వర్యంలో 23వ పద్మశాలీ దసరామేళా నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా ఎమ్మెల్సీ ఎల్.రమణ, మినరల్ డెవలప్మెంట్ కార్పొరేషన్ ఛైర్మన్ ఇరవత్రి అనిల్‌కుమార్‌లు విచ్చేసి మార్కండేయ స్వామి చిత్రపటానికి పూలమాలలు వేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం జరిగిన సమావేశంలో ఎల్.రమణ మాట్లాడుతూ రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో పద్మశాలీల ప్రాతినిధ్యం పెరగాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న ఈ కులస్తులను, సంఘాలను మేళా ద్వారా ఒకే వేదికపైకి తీసుకురావడంలో సంఘం నాయకుల కృషి అభినందనీయమన్నారు. అనంతరం అతిథులను సన్మానించి జ్ఞాపికలతో సత్కరించారు. మ్యాట్రిమోని, పద్మశాలీ న్యాయవాదులతో న్యాయసలహాలు, పలు వ్యాపార స్టాళ్లను ఏర్పాటు చేశారు. ముందుగా మహిళలు, చిన్నారుల సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. బతుకమ్మ ఉత్సవాలు మిన్నంటాయి. సమావేశానికి సర్కిల్ అధ్యక్షుడు పున్న గణేష్‌నేత అధ్యక్షత వహించారు. దసరా మేళా ఛైర్మన్ కౌకుంట్ల రవితేజనేత, మాజీ జడ్పీటీసీ కర్నాటి వెంకటేష్, సంఘం గౌరవాధ్యక్షుడు రాపోలు సుధాకర్‌నేత, వేములు రామునేత, ప్రధానకార్యదర్శి గడ్డం లక్ష్మీనారాయణ, సభ్యులు బురుగు తులసీదాస్, సీత ఆంజనేయులు, గుర్రం శ్రవణ్, జెల్లా జగన్నాథం, చిట్టిప్రోలు శ్రీనివాస్, చిలువేరు శ్రీనివాస్, గుర్రం విశ్వేశ్వర్, సంగెప్ప రమేష్, ఊర్కొండ రమాదేవి, పేరాల సుజాత, కోమటి సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.


అతిథులను సత్కరింపజేస్తున్న గణేష్‌నేత, కౌకుంట్ల రవితేజ, సభ్యులు


మాట్లాడుతున్న ఖాదీ విలేజీ ఇండస్ట్రీస్ సౌత్ జోన్ కమిటీ ఛైర్మన్ శేఖర్‌జీ

స్కిల్ డెవలప్‌మెంట్ ట్రైనింగ్ సెంటర్‌ను సద్వినియోగం చేసుకోవాలి

హయత్‌నగర్, అక్టోబరు 12 (ఆంధ్రజ్యోతి): కేంద్ర ప్రభుత్వం మహిళల స్వయం ఉపాధి కోసం ఏర్పాటు చేసిన స్కిల్ డెవలప్‌మెంట్ ట్రైనింగ్ అండ్ ప్లేస్‌మెంట్ సెంటర్‌లను సద్వినియోగం చేసుకోవాలని ఖాదీ విలేజీ ఇండస్ట్రీస్ సౌత్ జోన్ కమిటీ ఛైర్మన్ పేరాల శేఖర్‌జీ కోరారు. ఆదివారం హయత్‌నగర్ లెక్చరర్స్ కాలనీలో మదర్ రూరల్ అండ్ అర్బన్ డెవలప్‌మెంట్ సొసైటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన స్కిల్ డెవలప్‌మెంట్ ట్రైనింగ్ అండ్ ప్లేస్‌మెంట్ సెంటర్‌ను ప్రారంభించి ఆయన మాట్లాడారు. మహిళలు ఇంటి వద్దే ఉండకుండా ఉపాధి పొందాలనే ఉద్దేశంలో ప్రధాని మోదీ దేశవ్యాప్తంగా స్కిల్ డెవలప్‌మెంట్ ట్రైనింగ్ సెంటర్‌లను ఏర్పాటు చేశారని తెలిపారు. గార్మెంట్స్, ఇండస్ట్రీ, కుట్లు, అల్లికలు, బ్యూటీషియన్, కంప్యూటర్ ట్రైనింగ్ లాంటి కోర్సులలో శిక్షణ పొందుతారని పేర్కొన్నారు. కార్యక్రమంలో మన్సూరాబాద్ కార్పొరేటర్ కొప్పుల నరసింహారెడ్డి, హయత్‌నగర్ కార్పొరేటర్ కళ్లెం నవ జీవన్‌రెడ్డి, ఆర్‌కే పురం కార్పొరేటర్ రాధా ధీరజ్ రెడ్డి, రాష్ట్ర ఉపాధ్యక్షుడు కాసం వెంకటేశ్వర్లు, ఎస్. ప్రకాష్‌రెడ్డి, కొప్పుల శ్రీనివాస్ రెడ్డి, మదర్ రూరల్ అండ్ అర్బన్ డెవలప్‌మెంట్ సొసైటీ ప్రధాన కార్యదర్శి మేకల వెంకట్‌రెడ్డితో పాటు పలువురు పాల్గొన్నారు.

ఆపిల్ ఎవిన్యూ కాలనీ సమస్యలు పరిష్కరించండి

● ఎమ్మెల్యేకు వినతి

హయత్‌నగర్, అక్టోబరు 12 (ఆంధ్రజ్యోతి): తుర్కయంజాల్ మున్సిపాలిటీ ఇంజాపూర్‌లో ఉన్న ఆపిల్ ఎవిన్యూ కాలనీలోని సమస్యలను పరిష్కరించాలని కాలనీ ప్రజలు విన్నవించారు. ఆదివారం ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే రంగారెడ్డిని కలిసి వారు వినతి పత్రం సమర్పించారు. అలుగుపైన వంతెన నిర్మించాలని, హైవే రోడ్డు నుంచి కాలనీ వరకు రోడ్డు నిర్మించాలన్నారు. సాయినాథ్ కాలనీ, శ్రీరంగపురం కాలనీల నుంచి వస్తున్న మురుగు సమస్యను పరిష్కరించాలని కోరారు. రోడ్డు నంబర్ 5లో డ్రైనేజీ, పార్కును ఏర్పాటు చేయాలని, సీనియర్ సిటిజన్ భవనం నిర్మించాలని, వీధి లైట్లు ఏర్పాట్లు చేయాలని కోరారు. కార్యక్రమంలో బొక్క వంశీధర్‌రెడ్డి, నాయిని చెన్నారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

రెండు లక్షల చేపపిల్లలు విడుదల

అబ్దుల్లాపూర్‌మెట్, అక్టోబరు 12(ఆంధ్రజ్యోతి): పెద్ద అంబర్‌పేట్ మున్సిపాలిటీ కుంట్లూర్ పెద్ద చెరువులో స్థానిక మత్స్యకారుల సంఘం ఆధ్వర్యంలో ఆదివారం 2 లక్షల చేప పిల్లలను విడిచిపెట్టారు. ఇటీవల కురిసిన వర్షాలకు చెరువులోకి నీరు రావడంతో రెండు లక్షల చేప పిల్లలను కొన్నారు. పూజలు చేసిన అనంతరం చెరువులోకి చేప పిల్లలను వదిలిపెట్టారు. కార్యక్రమంలో సాదు యాదయ్యముదిరాజ్, జోర్క రాముముదిరాజ్, సాధు శ్రీనివాస్, శ్రీరాములు, లక్ష్మణ్‌తో పాటు మత్స్యకార్మిక సంఘం నాయకులు పాల్గొన్నారు.

కంటి వైద్యశిబిరం విజయవంతం

అబ్దుల్లాపూర్‌మెట్, అక్టోబరు 12(ఆంధ్రజ్యోతి): నేత్రాలయ కంటి ఆస్పత్రి ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్యశిబిరం నిర్వహించారు. ఆదివారం పెద్దఅంబర్‌పేట్ మున్సిపాలిటీ పసుమాముల 2వ వార్డు కార్యాలయంలో నిర్వహించిన శిబిరంలో గ్రామస్తులకు కంటి పరీక్షలు చేశారు. అవసరమైన వారికి ఉచితంగా మందులను పంపిణీ చేశారు. కార్యక్రమంలో మున్సిపల్ మాజీ ఛైర్‌పర్సన్ చెవుల స్వప్నచిరంజీవి, మాజీ సర్పంచ్ కొత్తపల్లి జైపాల్‌రెడ్డి, శంకరయ్యతో పాటు పలువురు పాల్గొన్నారు.

ఘనంగా బొడ్రాయి ప్రతిష్ఠ

● హాజరైన ఈటల, హరీష్, సబితారెడ్డి తదితరులు

హయత్‌నగర్, అక్టోబరు 12 (ఆంధ్రజ్యోతి): హయత్‌నగర్ నేతాజీ కాలనీలో ఆదివారం బొడ్రాయి (నాభిశిల) ప్రతిష్ఠాపన మహోత్సవం జరిగింది. యంత్ర, విగ్రహ ప్రాణ ప్రతిష్ఠ చేసి ప్రతిష్ఠించారు. అనంతరం బోనాలు నిర్వహించారు. మహోత్సవానికి మల్కాజ్‌గిరి ఎంపీ ఈటల రాజేందర్, మాజీ మంత్రులు హరీష్‌రావు, సబితారెడ్డి, ఎల్‌బీనగర్ ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి, మన్సూరాబాద్ కార్పొరేటర్ కొప్పుల నరసింహారెడ్డి, టీపీసీసీ ప్రచార కమిటీ ఛైర్మన్ మధుయాష్కీగౌడ్, రోడ్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ఛైర్మన్ మల్‌రెడ్డి రాంరెడ్డిలు పాల్గొన్నారు. మాజీ కార్పొరేటర్‌లు కొప్పుల విఠల్‌రెడ్డి, లక్ష్మీప్రసన్న, జిట్టా రాజశేఖర్‌రెడ్డి, ఈశ్వరమ్మ యాదవ్, పీసీసీ అధికార ప్రతినిధి సామ మహేశ్వర్‌రెడ్డిలు సైతం హాజరయ్యారు. ఈ సందర్భంగా ఉత్సవ కమిటీ నాయకులు, కార్పొరేటర్ కళ్లెం నవ జీవన్‌రెడ్డి వారికి స్వాగతం పలికారు. ఈ సందర్భంగా బొడ్రాయి అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం హరీష్‌రావు మాట్లాడుతూ గ్రామానికి ప్రధాన దేవత బొడ్రాయి అని అన్నారు. గ్రామస్తులందరూ కలిసికట్టుగా పార్టీలకు అతీతంగా నిర్వహించినందుకు ఉత్సవ కమిటీ నాయకులను అభినందించారు. కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ సామ తిరుమల్‌రెడ్డి, జక్కిడి రఘువీర్‌రెడ్డి, ఉత్సవ కమిగా నాయకులు కళ్లెం రవీందర్‌రెడ్డి, గజ్జి భాస్కర్‌యాదవ్, కళ్లెం శంకర్‌రెడ్డి, నక్క దర్శన్‌గౌడ్, రమేష్‌గౌడ్, భాస్కర్‌సాగర్, జనిగే విష్ణుతో పాటు పలువురు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న సబితారెడ్డి


హరీష్‌రావుకు జ్ఞాపికను అందిస్తున్న కార్పొరేటర్ నవ జీవన్‌రెడ్డి, ఉత్సవ కమిటీ నాయకులు